క్లుప్తంగా

సూర్య ప్రతాపానికి విలవిల

పెదవేగి: వారం రోజులుగా సూర్యుడి ప్రతాపానికి ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. మరో పక్క ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం 8 గంటకే భానుడి ప్రతాపానికి భయపడి ప్రజలు ఇళ్లల్లోకి పరుగులు తీయడంతో గ్రామాల్లోని వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉపాధి కూలీలు ఎండకు ఇబ్బంది పడుతున్నారు. గృహ నిర్మాణ పనులు సూర్యుడి దెబ్బకు మందగించాయి. గ్రామాల్లోని దుకాణాలన్నీ మధ్యాహ్న సమయంలో మూతబడుతున్నాయి. ప్రయాణాలు చేసేందుకు ప్రజలు బయటకు రావడం లేదు. సాయంత్రం, రాత్రి వేళల్లో వాతావరణం కాస్త చల్లబడటంతో ప్రజలు ఉపశమనం పొందుతున్నారు.

దివ్యాంగుల అభ్యున్నతికి కృషి


గుండుగొలనులో దివ్యాంగులకు బియ్యం, పండ్లు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

భీమడోలు: దివ్యాంగుల అభ్యున్నతికి రైతుల సాయం గొప్పదని గుండుగొలను విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సంస్థ ప్రతినిధులు అన్నారు. గుండుగొలను విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం దాత దాట్ల వెంకట రామరాజు దివ్యాంగులకు ఉచితంగా సన్నబియ్యం, పండ్లు పంపిణీ చేసారు. తొలుత దివ్యాంగుల సేవా సంస్థకు చేదోడు వాదోడుగా ఉంటున్న రైతులను సంస్థ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. దివ్యాంగుల సంస్థ ప్రతినిధులు సంఘ బలోపేతానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు


వట్లూరులో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పిస్తున్న ప్రవీణ్ కృష్ణ

పెదపాడు: యువత వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కలిగి ఉండాలని ఎస్‌సీఎస్ ఎంప్లాయిమెంట్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ కృష్ణ తెలిపారు. కలెక్టరు ఆదేశాల మేరకు మండలంలోని వట్లూరు టీటీడీసీలో జిల్లా యువజన సర్వీసులు శాఖ సెట్‌వెల్ నందు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్ వ్యక్తిగత నైపుణ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రవీణ్‌కృష్ణ స్కిల్‌డవలప్‌సెంటర్‌లో ట్రైనీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీ విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని తద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్‌లో ఎంట్రీ లెవెల్ నుంచి ఎగ్జిక్యూటివ్ లెవెల్‌కి ఎదగాలని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రవీణ్ కృష్ణ, సెట్‌వెల్ మేనేజర్ పీవీయస్ సత్యనారాయణ, ఏటి కే జాన్ కెనడీ, ట్రైనీ సెంటర్ కోఆర్డినేటర్లు, స్కిల్ డవలప్‌మెంట్ ట్రైనీ విద్యార్థులు పాల్గొన్నారు.

పెదపాడు ఎస్సైగా చల్లా కృష్ణ



పెదపాడు: పెదపాడు పోలీసుస్టేషన్ ఎస్సైగా చల్లా కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. పోలీసు శాఖలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా కైకలూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చల్లా కృష్ణను పెదపాడు ఎస్సైగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు వెలువరించడంతో బుధవారం విధుల్లో చేరారు. పెదపాడులో ఎస్సైగా పనిచేసిన బీ నాగబాబు నుంచి బాధ్యతలను తీసుకున్నారు. నాగాయిలంకలో తాను మొదటిసారిగా ఎస్సైగా విధుల నిర్వహించానని అనంతరం ముదినేపల్లి ఎస్సైగా పని చేసానన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తిరిగి పరిస్థితులను అవగతం చేసుకుని శాంతి భద్రతలు పరిరక్షిస్తానని చెప్పారు. నేరాలు జరగకుండా, కోడిపందేలు, పేకాట నిర్వహించకుండా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. పెదపాడు ఎస్సైగా విధులు నిర్వహించిన నాగబాబుకు ఇంకా పోస్టింగ్ ఖరారు కాలేదు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఏలూరు నగర కమిషనర్ వెంకటకృష్ణ

ఏలూరు రూరల్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఏలూరు నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ అన్నారు. బుధవారం ఏలూరు ఇండోర్ స్టేడియం వద్ద పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు, మహిళలు పచ్చదనం, పర్యావరణం కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. కార్పొరేషన్ పాలకవర్గం పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపట్టిందన్నారు. నగరంలో ఆహ్లాదకర వాతావరణ కోసం వంతెన, రోడ్ల పక్క మొక్కల కుండీలు ఏర్పాటు చేసామన్నారు. రోడ్ల మధ్య డివైడర్ సైతం పచ్చదనంతో నింపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు పలు రకాల నినాదాలతో కూడిన ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ నగర వాసులను ఆకట్టుకున్నారు.

సప్లిమెంటరీపై పదింతల శ్రద్ధ

- రేపటి నుంచే పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు
- తొలిసారిగా వేసవి సెలవుల్లో ప్రత్యేక తరగతులు
- పరీక్షలకు విద్యార్థులు సిద్ధం


గణపవరం బాలుర హైస్కూల్లో పదో తరగతి సప్లిమెంటరీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

గణపవరం: గతంలో పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థుల గురించి ఎవరూ పట్టించుకునేవారు కాదు. ఫెయిల్ అయినవారిలో ఎంతమంది సప్లిమెంటరీ పరీక్షకు దరఖాస్తు చేశారో, వారిలో ఎంతమంది పరీక్ష రాస్తున్నారో, అసలు వారు ఏవిధంగా ప్రిపేరవుతున్నారో అన్న విషయాన్ని ఎవరూ పట్టించుకునేవారు కాదు. విద్యారంగంలో ఎన్నో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ సప్లిమెంటరీ పరీక్షల్లో వారిని ఉత్తీర్ణులు చేయడానికి పటిష్ట ప్రణాళిక అమలు చేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ పదో తరగతి తప్పిన విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోకుండా వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తూ ఉత్తీర్ణత సాధించే దిశగా వారిని సన్నద్ధం చేస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పది, ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు మేలో ప్రత్యేక తరగతుల నిర్వహణ చేపట్టింది. గత మేనెలలో విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో తప్పిన విద్యార్థులకు ప్రతి ఉన్నత పాఠశాలలో ఆయా సబ్జెక్టులలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ సెలవు దినాల్లోనూ ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక బోధన చేస్తున్నారు. జూన్ 2 నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ చేపట్టి వారిని సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా బాధ్యత తీసుకోవడంపై తల్లిదండ్రుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఉంగుటూరు నియోజకవర్గంలో ఉంగుటూరు, భీమడోలు, గణపవరం, నిడమర్రు మండలాల్లోని 26 ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి తప్పిన విద్యార్థులకు నెల రోజులుగా ఆదివారం కూడా ప్రతి రోజూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు ఏరోజుకారోజు ప్రత్యేక తరగతులలో బోధించిన సబ్జెక్టు, హాజరైన విద్యార్థులు, బోధన చేసిన ఉపాధ్యాయుల వివరాలను ప్రత్యేక ఫారంలో నింపి జిల్లా కేంద్రానికి అందజేస్తున్నారు.

ఉత్తీర్ణత ఇలా

ఉంగుటూరు నియోజకవర్గంలో మొత్తం 2,800 మంది పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగా వారిలో 1,800 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకటి, రెండు సబ్జెక్టులలో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్‌కాగా వారిలో గణితంలో అత్యధికంగా ఫెయిల్ అయ్యారు. గణపవరం మండలంలో 714 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా వారిలో 59 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. భీమడోలు మండలంలో 903 మంది పరీక్షలు రాయగా 45.7 శాతం, ఉంగుటూరు మండలంలో 750 మంది పరీక్ష రాయగా 50 శాతం మంది, నిడమర్రు మండలంలో 353 మంది పరీక్ష రాయగా 66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ



పదోతరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రతిరోజూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఫెయిల్ అయిన వారికి ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు రోజూ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల అనుమానాలు నివృత్తి చేయడం, ముఖ్యమైన, అతి ముఖ్యమైన ప్రశ్నలు వివరించడం, చదివించడం, సైన్సు పటాలు గీయించడం, మ్యాప్ పాయింటింగ్‌తో పాటు ప్రత్యేక టెస్టులు నిర్వహిస్తున్నాం. -కె.రాంబాబు, హెచ్ఎం, గణపవరం

నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి



పదో తరగతిలో ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి సప్లిమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేస్తున్నాం. గణపవరం, నిడమర్రు మండలాల్లోని 14 ఉన్నత పాఠశాలల్లో ప్రతిరోజూ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఆయా హెచ్ఎంలు రోజూ మండల విద్యాశాఖ కార్యాలయానికి తరగతుల నిర్వహణపై సమాచారం పంపిస్తున్నారు. జూన్ 2నుంచి జరిగే పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నాం.
– పుచ్చల శేషు, ఎంఈవో, గణపవరం, నిడమర్రు మండలాలు

జగనన్న ఇళ్లకు శంకుస్థాపన


శ్రీరామవరంలో నూతన గృహాలకు శంకుస్థాపన చేస్తున్న కామిరెడ్డి నాని

దెందులూరు: నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో శ్రీరామవరంలో చిలకా కృష్ణ, చిలకా వెంకటనాగేశ్వరరావు, పెనుమాక గోతియ్య లబ్ధిదారుల నూతన గృహాల నిర్మాణానికి వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు, శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నాని బుధవారం శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు చేయాలని సూచించారు. గృహనిర్మాణ శాఖ ఉద్యోగులు, జగనన్న ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు, పర్యవేక్షణ చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలన్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆశయాలకు అనుగుణంగా ఉద్యోగుల సహకారం ఉధృతం కావాలన్నారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షులు అక్కినేని శ్రీనివాసరావు తదితరులున్నారు.

దొంతవరంలో అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహ ప్రతిష్ఠ పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఉంగుటూరు: భక్తుల నామస్మరణ మధ్య గోగులమ్మ, పెద్దింట్లమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. వందలాదిమంది భక్తులు విగ్రహ ప్రతిష్ఠ చూస్తుండగా రుత్వికులు, వేద పండితులు మంత్రోచ్చరణతో పూజలు, హోమాలు చేశారు. నూతన ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈనెల 29, 30 తేదీల్లోనూ ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. కొడవటికంటి వెంకటరాజన్‌స్వామి బ్రహ్మత్వంలో ప్రతిష్ఠ పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నేడు గాలాయగూడెంలో గడపగడపకు..

దెందులూరు: గాలాయగూడెం గ్రామ పంచాయతీలో గురువారం సాయంత్రం 4 గంటల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని తెలిపారు. గ్రామ సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి, వార్డు మెంబర్లు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొంటారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, వలంటీర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు నిడమర్రులో వాసుబాబు పర్యటన

నిడమర్రు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిడమర్రులో గురువారం సాయంత్రం 4.30 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొని ఇంటింటికీ తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి జరిగిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంకు వైసీపీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గోవాలని సత్యకుమార్ కోరారు.

హెల్పర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

భీమడోలు: భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని భీమడోలు, ద్వారకాతిరుమల, ఉంగుటూరు, నిడమర్రు మండలాల్లో ఖాళీగా ఉన్న 12 అంగన్‌వాడీ హెల్పర్ల పోస్టులకు అర్హత గల మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఐసీడీఎస్ పీవో కేవీ విజయలక్ష్మి బుధవారం భీమడోలులో తెలిపారు. ద్వారకాతిరుమల మండలంలోని దేవినేనివారిగూడెం, ద్వారకానగర్, జి.కొత్తపల్లి హెల్పర్ల పోస్టులను ఓసీ కేటగిరిలకు, భీమడోలు మండలంలోని పూళ్ల కృష్ణా కాలనీలో బీసీ ఏ కేటగిరికి, తూర్పు హరిజనపేటలోని పోస్టును ఓసీ కేటగిరి కేటాయించామన్నారు. ఉంగుటూరు మండలంలోని చిన్నవెల్లమిల్లి 2 ఏరియాలోని పోస్టును బీసీ బీ కేటగిరికి, తల్లాపురం, రామన్నగూడెం, సీతారామపురం పోస్టులను ఓసీ కేటగిరిలకు, కైకరంలోని పోస్టుకు ఓసీ దివ్యాంగురాలికి కేటాయించామన్నారు. నిడమర్రు మండలంలోని సిద్ధాపురం పోస్టును బీసీ డీ, పెద నింద్రకొలను పోస్టును బీసీ బీ కేటగిరికి కేటాయించామన్నారు. స్థానిక వివాహిత మహిళలు, 21 నుంచి 35 ఏళ్ల లోపు వారే ఉండాలని, పదో తరగతి పాసై ఉండాలన్నారు. ఈనెల 2వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలకు దరఖాస్తు చేసుకుని సంబంధిత పత్రాలను భీమడోలు ఐసీడీఎస్ పీడీ కార్యాలయానికి స్వయంగా అందజేయాలని ఆమె కోరారు.

వైభవంగా కోదండ రామాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ


పోతునూరు కోదండ రామాలయంలో పూజలు చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: పోతునూరులోని కోదండ రామాలయంలో సీతారామలక్ష్మణ, భరత ఆంజనేయస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా హోమాలు, పూజలు, కోలాటం, సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, రామచంద్రరావుకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వందేళ్ల నాటి కోదండ రామాలయం శంకుస్థాపన గతంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని చేసిన సంగతి విదితమే. గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో తులతూగాలని భారీ హోమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంచామృతలతో అభిషేకం చేసి గోమాతకు పూజ చేశారు. ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ తొత్తడివేదకుమారి, వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా చైర్మన్ గూడపాటి పవన్ కుమార్, దెందులూరు ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ చైర్మన్ డీఎస్‌వీ రమాదేవి ప్రసాద్, ఎంపీటీసీ సున్నా నరేష్, తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి సీతారామాంజనేయచౌదరి, రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు తలారి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పూజలు నిర్వహించారు.

రూ. 3 లక్షలతో వాటర్ ప్లాంట్ మంజూరు:

పోతునూరు గ్రామంలోని వందేళ్ల నాటి రామాలయం విశిష్ట ప్రాచీన వైభవం దృష్టిలో పెట్టుకుని ఆలయానికి వచ్చే భక్తుల కోసం రూ. 3 లక్షలతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు భక్తుల సమక్షంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రకటించారు. ఆలయానికి రూ. 50 వేల విరాళం అందజేశారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, రామచంద్రరావుకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

భూములు సేద్యము కొరకు కౌలు హక్కునకు బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, పెంటపాడు మండలం, కస్పాపెంటపాడు గ్రామం శ్రీ వేణుగోపాల స్వామి మరియు శ్రీ ఆంజనేయ స్వామి వార్ల దేవస్థానము సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో గల ఉంగుటూరు మండలం రావులపర్రు గ్రామములో గల పల్లపు భూములనియు దిగువ చూపిన పట్టికలలో తెలిపిన విధముగా 3 సంవత్సరములకు అనగా 2023-2024 నుండి 2025-2026 వరకు మాత్రమే లీజుకు ఇచ్చుటకుగాను దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం 30/1987జి.యం.ఎస్.నెం.379 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) తేది 11-06-2021 మరియు జి.ఓ.యం.ఎస్ నెం.425, తేది 09-11-2015లను అనుసరించి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షములో తేది 13-06-2023 ఉ.10.00గం.లకు రావులపర్రు గ్రామములో రామాలయం వద్ద బహిరంగ వేలంపాట జరుపబడును. పాటకాలమందు ప్రతి పాటదారు తనకు గల స్థిరాస్తికి సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలు-2 (రెండు) లేదా రిజిష్టరు దస్తావేజులు దేవస్థానం అధికారులకు సమర్పించి స్లాటు 1కి సదరు పట్టికలో తెల్పిన విధముగా ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలెను. మిగతా పాట షరతులు పాటకాలమందు తెలుపబడును. ముందుగా తెలుసుకోదలచినవారు ఆఫీసు పనిచేయు వేళలలో అడిగి తెలిసికొనవలెను.

వ.నెం.	గ్రామం పేరు	సర్వే నెం.	విస్తీర్ణం య.సెం.	ధరావత్తు	కౌలుకాల పరిమితి
1.	రావులపర్రు	314/1	0.52	2000/-	2023-2024 to 2025-2026
2.	రావులపర్రు	314/1,2	3.17	7000/-	"
3.	రావులపర్రు	314/1	0.69	1000/-	"
4.	రావులపర్రు	314/2	1.62	4000/-	"
5.	రావులపర్రు	305/2	0.74	2000/-	"
6.	రావులపర్రు	305/2	2.30	6000/-	"
7.	రావులపర్రు	314/2	1.62	3000/-	"
8.	రావులపర్రు	314/1	1.46 1/2	3000/-	"
9.	రావులపర్రు	305/2	1.02	2000/-	"
10.	రావులపర్రు	314/1	1.27	3000/-	"
11.	రావులపర్రు	314/1	1.78	4000/-	"
12.	రావులపర్రు	314/1	0.69	2000/-	"
13.	రావులపర్రు	314/1	0.69	2000/-	"
14.	రావులపర్రు	314/2	2.22	5000/-	"
15.	రావులపర్రు	314/3	1.02	2000/-	"
16.	రావులపర్రు	305/2,3	2.02	4000/-	"
17.	రావులపర్రు	314/1,2	3.84	8000/-	"
18.	రావులపర్రు	305/2	1.02	2000/-	"
19.	రావులపర్రు	314/2	3.27	7000/-	"
20.	రావులపర్రు	314/1	3.12	7000/-	"
21.	రావులపర్రు	305/2	3.06	6000/-	"
22.	రావులపర్రు	314/2	4.35	9000/-	"
23.	రావులపర్రు	314/1 305/2	4.35	9000/-	"
24.	రావులపర్రు	314/1	4.35	9000/-	"
25.	రావులపర్రు	314/1,2	4.35	9000/-	"
26.	రావులపర్రు	314/2	1.25	3000/-	"
27.	రావులపర్రు	314/1	3.77	8000/-	"
28.	రావులపర్రు	314/1	4.62	10000/-	"
29.	రావులపర్రు	305/2	2.22	5000/-	"
30.	రావులపర్రు	305/2	1.82	11000/-	"
31.	రావులపర్రు	314/1	1.87	4000/-	"
32.	రావులపర్రు	305/2	2.34	5000/-	"
33.	రావులపర్రు	314/2	2.41	5000/-	"
34.	రావులపర్రు	305/2	0.90	2000/-	"
35.	రావులపర్రు	314/2	2.22	5000/-	"
36.	రావులపర్రు	314/1	1.02	2000/-	"
37.	రావులపర్రు	305/2	1.02	2000/-	"

గ్రామం :కస్పాపెంటపాడు
తేది.30-05-2023
ఇట్లు వీమలకొండ సాయి, B.Com
ఫిట్ పర్సన్, శ్రీ వేణుగోపాలస్వామి, సెల్: 88972 60683

5న ముప్పవరంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పర్యటన


ముప్పవరంలో బీఆర్ అంబేద్కర్ భవనాన్ని పరిశీలిస్తున్న నాని, సర్పంచ్ సంతోష్ కుమార్

దెందులూరు: ఈ నెల 5న ముప్పవరం గ్రామ పంచాయితీలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. బుధవారం ముప్పవరం పంచాయతీలో సర్పంచ్ మెండెం సంతోష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన భారతరత్న బీఆర్ అంబేద్కర్ భవనాన్ని కామిరెడ్డి నాని, సర్పంచ్ మెండెం సంతోష్‌కుమార్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డు మెంబర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కామిరెడ్డి నాని మాట్లాడుతూ 5వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన భవనాన్ని సర్పంచ్ సంతోష్ అధ్యక్షతన ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేస్తారని, పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఖాతాల్లోకి రైతు భరోసా పథకం నగదు

భీమడోలు: వైఎస్సార్ రైతు భరోసా పథకంలో భాగంగా మండలంలోని 4,337 మంది రైతులకు రూ.2.38 కోట్ల నగదును ఈనెల 1న గురువారం లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తారని మండల వ్యవసాయాధికారి ఎస్‌పీవీ ఉషారాణి బుధవారం తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రూ.5,500 చొప్పున వారి వ్యక్తిగత ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. దీనిపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశాన్ని రైతులు, పాలకవర్గ సభ్యులు, సలహా సంఘం సభ్యులు తిలకించవచ్చని అన్నారు. ఈనెల 2వ తేదీ శుక్రవారం రెండో విడత వ్యవసాయ యంత్ర సేవా పథకంలో అర్హత గల సీహెచ్‌సీ గ్రూపు సభ్యులకు సబ్సిడీ నగదును జమ చేస్తారన్నారు. అర్హులైన వారి జాబితాలను రైతు భరోసా కేంద్రాల్లో పొందుపర్చినట్టు తెలిపారు.

వైఎస్సార్ కంటి వెలుగు వృద్ధులకు వరం


కాశిపాడులో వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

గణపవరం: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ముమ్మరంగా సాగుతోందని, ఈకార్యక్రమం వృద్ధులకు వరమని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డి.మహేశ్వరరావు అన్నారు. బుధవారం గణపవరం మండలం కాశిపాడులో నిర్వహిస్తున్న వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన కంటి పరీక్షల జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యల పట్ల నిర్లక్ష్యం వలదని, 60 ఏళ్లు దాటిన అందరికి వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలుచేసి ఉచితంగా కళ్లజోళ్లు ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. సుమారు 55 మందికి కంటి పరీక్షలు చేయగా అందరికీ కళ్లజోళ్లు అవసరమని గుర్తించామని కంటి వెలుగు అధికారి శ్రీనివాస్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోట నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు జంపన పద్మావతి రమేష్‌రాజు, గ్రామ కార్యదర్శి రామారావు, ఆరోగ్యసహాయకుడు నామాలరాజు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు పుస్తకాలే నేస్తాలు కావాలి


భీమడోలులో చిన్నారులకు నీతి కథలు చెబుతున్న దృశ్యం



పోతునూరు గ్రంథాలయంలో చిన్నారులకు చెస్ నేర్పిస్తున్న దృశ్యం

భీమడోలు: చిన్నారులకు పుస్తకాలే నేస్తాలు కావాలని రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు 24వ రోజైన బుధవారం ఉల్లాసభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భీమడోలు గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిన్నారులకు నీతి కథలు వివరించారు. పూళ్ల గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్, గుండుగొలను గ్రంథపాలకురాలు జి.నాగమణి ఆధ్వర్యంలో శిక్షణ తరగుతులు నిర్వహించారు. యోగాసనాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించారు. అనంతరం వివిధ క్రీడలను ఆడించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాలు విద్యార్థులకు వరం

దెందులూరు: గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు విద్యార్థులందరికీ వరమని రిసోర్స్ పర్సన్ ఎం.సుబ్రహ్మణ్యస్వామి అన్నారు. బుధవారం పోతునూరు గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి డీ.జాన్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితం, సైన్స్‌లో సులవైన పద్ధతులపై అవగాహన కల్పించారు. చెస్, క్యారమ్స్ ఆటల పోటీలు నిర్వహించారు.

ధూమపాన రహిత సమాజ స్థాపనే లక్ష్యం


గణపవరంలో ధూమపాన వ్యతిరేక ప్రదర్శన చేస్తున్న వైద్యసిబ్బంది

గణపవరం: క్యాన్సర్‌తో పాటు అనేకరకాల వ్యాధులకు కారణమైన ధూమపానానికి దూరంగా ఉండాలని, ధూమపాన రహిత సమాజ స్థాపనకు అందరూ సహకరించాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్, పి.కిరణ్మయి అన్నారు. బుధవారం ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ధూమపానం వల్లకలిగే నష్టాలను వివరిస్తూ వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో జాలాదివిల్సన్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పిప్పరలో : ధూమపానం వల్ల తనతోపాటు కుటుంబ సభ్యులూ రోగాల బారిన పడతారని అందువల్ల ధూమపానం అలవాటును వదులుకుని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారిణులు ప్రియాంక, దివ్య అన్నారు. బుధవారం ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజలతో ధూమపానానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. వైఎస్సార్‌టీఎఫ్ నాయకుడు కాకర శ్యాంసన్, ఆరోగ్య సహాయకుడు నామాలరాజు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా నిలిచిన ప్రభుత్వం

పెదవేగి : అన్నదాతకు అన్ని రకాలుగా అండగా నిలిచి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని సర్పంచ్ గొట్టాపు కృష్ణవేణి అన్నారు. పెదవేగి మండలం విజయరాయిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన యంత్ర సేవా పథకం ద్వారా మండల వ్యాప్తంగా మూడో విడతగా మంజూరైన 19 ట్రాక్టర్లను లబ్ధిదారులకు బుధవారం అందించారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2 నుంచి రూ.3.40 లక్షల వరకు సబ్సిడీ వర్తిస్తుందని మండల వ్యవసాయశాఖాధికారి ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లు అందించిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరికి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.